బయటికెళ్లాలంటే భయం



కాజీపేట: కుక్కలు బాబోయ్... కుక్కలు అంటూ బెంబేలెత్తిపోతున్నారు కాజీపేట పట్టణానికి చెందిన పలు కాలనీలకు చెందిన ప్రజలు. ఇటీవల నాలుగు రోజుల కింద ప్రశాంత్‌నగర్ కాలనీకి చెందిన ఆటో డ్రై వర్ రమేష్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. శుక్రవారం రైల్వే క్వార్టర్స్ సమీపంలో బతుకుదెరువు నిమిత్తం పొట్ట చేతబట్టుకుని వలస వచ్చిన ఓ కుటుంబానికి చెందిన చోటు అనే ఆరేళ్ల బాలుడిని కుక్కలు దాడి చేసి చంపేయడం కాజీపేట పట్టణంలో సంచలనంగా మారింది.

తరచూ దాడులు

ఇటీవల పది రోజుల్లో ఆరుగురు వ్యక్తులపై దాడి చేసి గాయపర్చాయి. తిలక్‌నగర్, న్యూసోమిడి, యాదవనగర్‌లో పిల్లలపై కుక్కలు దాడిచేసి గాయపర్చిన ఘటనలున్నాయి. దీంతో పిల్లల్ని బయటకు ఒంటరిగా పంపించాలంటే భయంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. బైక్‌లు, కార్లపై కుక్కలు దాడులు చేస్తున్నాయి. దాంతో వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. కుక్కల బెడదను అరికట్టాలని పలుమార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు, పాలకులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

కుక్కల బెడదపై దృష్టి పెట్టాలి...



నగరంలో నానాటికి పెరుగుతున్న కుక్కల బెడదపై బల్దియా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఏ కాలనీలో చూసిన గుంపుగుంపులుగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఆస్పత్రుల్లోనూ మందుల కొరత వేధిస్తోంది.

- దొంగల కుమార్, బోడగుట్ట

శునకాలను నియంత్రించాలి



కాలనీల్లో సంచరిస్తున్న కుక్కల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గువుతున్నారు. కుక్క కరిస్తే ఆస్పత్రి చుట్టూ తిరగాల్సి వస్తోంది. దీనివల్ల ఇల్లు, ఒళ్లు గుల్లా అవుతుందని అధికారులు గుర్తించాలి. వెంటనే కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలి.

- వస్కుల శంకర్, మడికొండ

వీధికుక్కల దాడిపై స్పందనలు..

హన్మకొండ: నగరవ్యాప్తంగా వీధి కుక్కల దాడులు అధికమయ్యాయి. ఈ క్రమంలో కుక్కల బెడదను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలపై లేదు

ఇక్కడి పాలకులకు వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలపై లేదని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ విమర్శించారు. వీధికుక్కల దాడిలో చిన్నారి చోటు మృతిపై విచారం వ్యక్తం చేశారు. కుక్కల నియంత్రణ విషయంలో కార్పొరేషన్‌కు, స్థానిక ప్రజాప్రతినిధులకు పట్టింపు లేదని విమర్శించారు. చోటు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

బాలుడి మృతి పాలకులు చేసిన హత్యే

చోటు మృతి విధులను గాలికి వదిలేసిన పాలకులు చేసిన హత్య అని బీజేపీ రాష్ట్ర ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను పీక్కు తింటుంటే.. కుక్కలు పిల్లలను తింటున్నాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వ హత్యే..

కాజీపేటలో వీధికుక్కల దాడిలో మృతి చెందిన చోటుది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బంక సరళాదేవి అన్నారు. ఆమె మాట్లాడుతూ మహానగరంలో వీధికుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారని దుయ్యబట్టారు. బాధిత కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు.

అధికారులే కారణం

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్ పరిధిలోని రైల్వే కాలనీలో కుక్కల దాడిలో శుక్రవారం మృతి చెందిన ఏడేళ్ల బాలుడి మృతికి వరంగల్ మున్సిపల్ అధికారులే కారణమని డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి అన్నారు.

ఫిర్యాదు చేసినా పట్టింపు కరువు

వీధి కుక్కల నివారణ కోసం గతంలో మున్సిపల్ అధికారులకు ట్విట్టర్ వేదికగా ఫిర్యాదు చేసినట్లు జనసేన పార్టీ వరంగల్ పశ్చిమ ఇన్‌చార్జ్ బైరి వంశీకృష్ణ తెలిపారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 20న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. యాదవనగర్, మచిలీబజార్, సోమిడి సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు, అలాగే, రెవెన్యూ కాలనీ, రామకృష్ణ కాలనీ, నాగేంద్రనగర్, ప్రగతినగర్ ప్రాంతాల్లో ఉదయం 7గంటల నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ కోత విధించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు.

హసన్‌పర్తి: చింతగట్టు సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం 6.30 గంటల నుంచి 8.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నందున కేసీ క్యాంప్, రామారం, భీమారం, కోమటిపల్లి, భద్రకాళినగర్, ఎర్రగట్టు గుట్ట, కిట్స్, హసన్‌పర్తి, చింతగట్టు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

టీటీడీ బధిరుల స్కూల్‌లో ప్రవేశాలు

హన్మకొండ అర్బన్: నగరంలోని ప్రగతినగర్ కాలనీఫేస్ -2లో తిరుమల తిరుమతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవెంటేశ్వర బధిరుల పాఠశాలలో 2023 -24వ సంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జె.లక్ష్మీనరసమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. 1, 2, 3వ తరగతులు చదువుతూ 6నుంచి 10ఏళ్ల వయస్సు లోపు విద్యార్థులు మే 31 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన విద్యార్థులకు 10వ తరగతి వరకు ఉచిత హాస్టల్ వసతి, బోధన ఉంటుందని వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు దివ్యాంగుల సదరం సర్టిఫికెట్, జననం ధ్రువీకరణ పత్రం, టీసీ, రేషన్, ఆధార్ కార్డు, కులం, ఆదాయం సర్టిఫికెట్, నాలుగు పాస్‌పోర్టు ఫొటోలు సమర్పించాలని కోరారు. మరిన్ని వివరాలకు 63005 85912, 98660 78731 నంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

నర్సింగ్ స్కూల్‌ను కొనసాగించాలి

ఎంజీఎం: 70ఏళ్ల నుంచి ఎంతోమంది పేద ఎస్సీ, ఎస్టీ బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినులకు జీఎన్ఎం ట్రైనింగ్ ఇస్తున్న నర్సింగ్ స్కూల్‌ను కొనసాగించాలని నర్సింగ్ ట్యూటర్స్ కోరారు. ఈమేరకు ఎమ్మెల్యే నరేందర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. స్కూల్ ఆఫ్ నర్సింగ్‌ను తీసివేసి దానికి స్థానంలో బీఎస్సీ నర్సింగ్ కళాశాలను నడిపించాలనే ఆలోచనను మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నర్సింగ్ ట్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు ప్రభావతి, ప్రధాన కార్యదర్శి రెబక్క, మణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మిల్లు స్థలంలోనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



నయీంనగర్: సుప్రీంకోర్టు తీర్పు అమలు చేస్తూ ఆజంజాహి మిల్లు స్థలంలోనే 318 మంది కార్మికులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఆజంజాహి మిల్లు మాడిఫైడ్ వాలంటరీ రిటైర్డ్ 2002 వర్కర్స్ గౌరవ అధ్యక్షుడు ఇనుముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మడిపెల్లి గ్రామం వద్ద ఇళ్ల స్థలాలను రద్దు చేయాలని, అక్కడ ఎలాంటి సదుపాయాలు లేవని పేర్కొన్నారు. స్థలం ఉన్నా కూడా ఇవ్వకుండా కార్మికుల జీవితాలను ఆగం చేయవద్దని సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలని కోరారు. సమావేశంలో దాసు, కృష్ణ, రాజు, ఐలమ్మ, యశోద, నహిద, సుజాత, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

నాసికరం ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు



హసన్‌పర్తి: నాసిరకం ఎరువులు, క్రిమిసంహార మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్సై విజయ్‌కుమార్ హెచ్చరించారు. హసన్‌పర్తి మండలంలో పలు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపుల్లోని స్టాక్, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు విక్రయించిన మందులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని దుకాణదారులకు సూచించారు.

22న కేజీబీవీల సమస్యలపై ధర్నా

విద్యారణ్యపురి: కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాలు, యూఆర్ఎస్‌ల్లో పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని, వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న హనుమకొండలోని ఏకశిల పార్కు వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సదాశివరెడ్డి, పెండెం రాజు శుక్రవారం ఒక ప్రకటలో తెలిపారు. కేజీబీవీల్లో కేర్ టేకర్‌ను నియమించాలని, నైట్ డ్యూటీల నుంచి మహిళా సిబ్బందిని మినహాయించాలని పేర్కొన్నారు.

కాజీపేట జంక్షన్‌లో యూనిటీ రన్



రన్‌ను ప్రారంభిస్తున్న భానుప్రకాష్

కాజీపేట రూరల్: రెండవ విడత ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సికింద్రాబాద్ రైల్వే సీనియర్ డీపీఓ ఎ.అభిలాష్ ఆదేశానుసారం రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్ కమిటీ ఆధ్వర్యంలో యూనిటీ రన్‌ను కార్యక్రమాన్ని కాజీపేట జంక్షన్‌లో శుక్రవారం ప్రారంభించారు. రైల్వే రామకృష్ణ స్కూల్ వద్ద రన్‌ను డీజిల్‌షెడ్ ఏడీఎంఈ ఎం.భానుప్రకాష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా భానుప్రకాష్, రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోని ప్రతీ పౌరుడు మతాలు, కులాలకు అతీతంగా దేశ భవిష్యత్ కోసం తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో రైల్వే ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ ఎం.రాజయ్య, ట్రెజరర్ జి.రాజేశ్వర్‌రావు, కార్యవర్గ సభ్యులు ధరావత్ రఘు, పి.ప్రశాంత్, ప్రవీణ్, సుంచు ప్రశాంత్, బి.మాధవ్‌రావు, రవికిరణ్, శ్రీనివాస్, కొండ్ర నర్సింగరావు, ఎంకె.మూర్తి పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్‌చైర్ల పంపిణీ



వీల్‌చైర్లను అందజేస్తున్న అభినవ్ భాస్కర్

హన్మకొండ అర్బన్: నగరంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని దివ్యాంగులకు రోటరీ క్లబ్ సహకారంతో దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్, సర్వోదయ మిత్రమండలి ఆధ్వర్యంలో నాలుగు వీల్‌చైర్లను కార్పొరేటర్ అభినవ్‌భాస్కర్ శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకుల అభ్యర్థన మేరకు త్వరలోనే మరిన్ని వీల్‌చైర్ల అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. దివ్యాంగులకు దాతలు చేయూనందించాలని కోరారు. కార్యక్రమంలో మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకురాలు బండా రామలీల, కార్యవర్గ సభ్యులు కోడం కల్యాణ్, 10వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ బయ్య కృష్ణ, నాయకులు సందీప్, కోన కౌశల్, గణేష్, శేఖర్, భరత్, కార్తీక్, బంటి, సుశీల్ పాల్గొన్నారు.

కాజీపేటలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

కాజీపేట: కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ఏర్పాటు చేసినట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అనుముల శ్రీనివాస్, మండలోజు కృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18-36 ఏళ్ల వయస్సున్న క్రీడాకారులకు వయస్సును బట్టి 49 కేజీ, 55కేజీ, 61కేజీ, 67కేజీలలో పోటీలు ఉంటాయన్నారు. ఈ నెల 24వ తేదీ సాయంత్రం రైల్వే జిమ్‌లో నిర్వహించే పోటీలకు ఆసక్తి కలిగిన క్రీడాకారులు 8074820190 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

జీసీడీఓకు శుభాకాంక్షలు

కాశిబుగ్గ సెంటర్: బాధ్యతలు స్వీకరించిన జీసీడీఓ కొల్లూరి ఫ్లోరెన్స్‌ను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు ఆమెను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీపీయూఎస్ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బత్తిని వెంకటరమణ గౌడ్, ఉప్పుల సతీష్, టీపీయూఎస్ పూర్వ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి బాలాజీరావు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, కేటీఆర్ ఆశీర్వాదంతో ప్రగతి



శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నరేందర్

కాశిబుగ్గ: సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల ఆశీర్వాదంతో వరంగల్ తూర్పు నియోజకవర్గం అన్ని రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తోందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు. 19వ డివిజన్ గాంధీనగర్‌లో రూ.3 కోట్ల 64లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఈటల ఉమామహేందర్, ఆర్టీఏ సభ్యులు గోరంట్ల మనోహర్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలు

బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలని, వారి అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. 18వ డివిజన్ ప్రతాప్‌నగర్ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌లో పార్టీ 18, 19 డివిజన్ల కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



అరవింద్‌కుమార్, వినయ్‌భాస్కర్‌కు వినతి పత్రాలు అందజేస్తున్న నాయకులు

వరంగల్ అర్బన్: పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు కమ్ ఓనర్లు, అర్బన్ మలేరియా విభాగంలోని ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. ఈమేరకు రాష్ట్ర పురపాలక శాఖ చీఫ్ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్‌లకు హనుమకొండ 'కుడా' కార్యాలయం ఆవరణలో వినతి పత్రాలను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రవి, మున్సిపల్ అధ్యక్షుడు నద్దునూరి రాజేష్ ఖన్నా, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు పడాల రామ్మూర్తి, మలేరియా విభాగం అధ్యక్షుడు అల్వాల ఉమేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికి గృహలక్ష్మి పథకం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

హసన్‌పర్తి: అర్హత కలిగి ఖాళీ స్థలం ఉన్న వారికి గృహలక్ష్మి పథకం వర్తింపజేస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. హసన్‌పర్తి మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 96మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎర్రగట్టు క్రాస్‌లోని బాలాజీ గార్డెన్‌లో శుక్రవారం అందించారు. జూన్ 2వ తేదీ నుంచి 21రోజుల పాటు నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పండుగలా జరుపుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఉమ్మడి హసన్‌పర్తి మండలంలో అభివృద్ధి పనులు, దశాబ్ది ఉత్సవాలపై ఎర్రగట్టు క్రాస్‌లో సమీక్షా నిర్వహించారు.

ప్రతిష్టాత్మకంగా పథకాల అమలు

వరంగల్: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. కొత్తపేటలోని రైతు వేదికలో శుక్రవారం ఏర్పాటు చేసిన 3, 14 డివిజన్లకు చెందిన 34మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.

చైర్మన్‌గా గంగపుత్రులనే నియమించాలి



మాట్లాడుతున్న పాక ఓంప్రకాష్

హన్మకొండ: తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ చైర్మన్‌గా గంగపుత్రులనే నియమించాలని హనుమకొండ, వరంగల్ జిల్లా గంగపుత్రుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కులో తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం వరంగల్, హనుమకొండ జిల్లా సమావేశం జిల్లా సెక్రటరీ జనరల్ పాక ఓంప్రకాష్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, తీర్మానాలను ఓంప్రకాష్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 45ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల గంగపుత్ర సంఘాల నాయకులు డాక్టర్ గోపు సుధాకర్, పొక్కుల కృష్ణమూర్తి, జునుగురి దుర్గా ప్రసాద్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

మానవీయ సమాజాన్ని నిర్మించుకుందాం



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జేఏసీ నాయకులు

నయీంనగర్: మతతత్వ సమాజం వద్దని, మానవీయ సమాజాన్ని నిర్మించుకుందామని స్వేచ్ఛ జేఏసీ చీఫ్ కోఆర్డినేటర్ నల్లెల రాజయ్య సూచించారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో సామరస్యపూరిత, ప్రజాస్వామిక మార్పు తీసుకురావడానికి స్వేచ్ఛ జేఏసీ ఏర్పడిందని వివరించారు. సమాజంలో నెలకొన్న అసమతుల్య పరిస్థితులపై స్వేచ్ఛ జేఏసీ ఆధ్వర్యంలో హనుమకొండ హరిత హోటల్‌లో ఆదివారం సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సులో వక్తలు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్, డాక్టర్ ఎస్.తిరుపతయ్య, వక్తలు మాట్లాడుతారని తెలిపారు. కార్యక్రమంలో పాల రవికుమార్, పి.రమేష్ చందర్, ఎం.వెంగళ్‌రెడ్డి, బాదావత్ రాజు, వి.దిలీప్, నేదునూరి రాజమౌళి, ఊకంటి మహేందర్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు మాదిగలు ఏకంకావాలి



మాట్లాడుతున్న గోవిందు నరేష్‌మాదిగ

కేయూ క్యాంపస్: ఎస్సీ వర్గీకరణ సాధించుకునేందుకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉన్న మాదిగ జాతి మొత్తం ఏకం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ పిలుపునిచ్చారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎమ్మార్పీస్ నాయకుడు శాగంటి రమేష్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సమావేశంలో నరేష్ మాట్లాడారు. ఎస్సీల వర్గీకరణ అమలులో లేకపోవటంతో ఏడు దశాబ్దాలుగా మాదిగ బిడ్డలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్‌మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్, రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్‌మాదిగ, నాయకులు ముక్కెర ముకేష్, రాజశేఖర్, రాజశేఖర్, బట్టు విజయ్, అంకిళ్ల రాజు, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సుకుమార్‌మాదిగ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి



మెలకువలు నేర్పుతున్న ఇన్‌స్పెక్టర్ సంజీవరావు

మామునూరు: విద్యార్థులు, యువతులు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని షీటీమ్ ఇన్‌స్పెక్టర్ వై.సంజీవరావు సూచించారు. ఖిలా వరంగల్ మండలం మామునూరు పోలీస్ శిక్షణ కళాశాలలో షీటీమ్ ఆధ్వర్యంలో టీఎస్8 గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సీసీ క్యాడెట్లకు శుక్రవారం అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాలు జరిగితే టోల్‌ఫ్రీ 1930కు ఫిర్యాదు చేయాలని కోరారు. 87126 85257, 87126 85270, 87126 85270లలో ఫిర్యాదు చేయాలని సూచించారు. రాజేష్ కౌశిక్, రేవతి, ప్రభాకర్, సుజాత దేవి, శోభాదేవి, కుమారస్వామి, ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, బిచ్చనాయక్, రాంరెడ్డి, పూర్ణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

చెత్తరహిత డివిజన్లుగా తీర్చిదిద్దుకుందాం..

ఖిలా వరంగల్: చెత్త రహిత డివిజన్ల కోసం ప్రజలందరు భాగస్వాములు కావాలని కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, ముస్కమల్ల అరుణ పిలుపునిచ్చారు. వరంగల్ 33, 34 డివిజన్లలో మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మేరీ లైఫ్, మేరా స్వచ్ఛ సేహార్ (నా జీవితం.. చెత్త రహిత నగరం) ర్యాలీని శుక్రవారం వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లలోని పనికిరాని వస్తువులు, చెత్తను పారిశుద్ధ్య మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని సూచించారు. ముస్కు సుధాకర్, ఇందిర, సతీష్, వాడిక విద్యాసాగర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సాంబయ్య, జవాన్లు పాల్గొన్నారు.

భూమిపూజకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఖిలా వరంగల్: కొమురవెల్లి మల్లన్న దేవాలయం ప్రాంగణంలో మున్నూరుకాపు ఆధ్వర్యంలో నిర్మించనున్న కాపు సత్రం (భవన) నిర్మాణ భూమిపూజకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్‌ను ఆహ్వానించారు. ఈమేరకు వరంగల్ ఫోర్ట్‌రోడ్డు పెరకవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు మున్నూరుకాపు ప్రతినిధులు ఉప్పాల శ్రీనివాస్ పటేల్, ఉప్పు రవీందర్ పటేల్ శుక్రవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో ఉప్పు పద్మ, డాక్టర్ ఉప్పు రవీందర్, సీరుటి శ్రీహరి పటేల్, కార్పొరేటర్ ముస్కమల్ల అరుణ, సుధాకర్, పోతుకుమార్, సొసైటీ అధ్యక్షుడు కేడల జనార్దన్, మర్రి శ్రీనివాస్, వేణు, పారిజాత సంతోష్, అనిల్, అక్షిత్, పడాల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభం

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ మహంకాళమ్మ వీధిలో కల్వర్టు నిర్మాణ పనులను కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ శుక్రవారం ప్రారంభించారు. రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల పర్యవేక్షణలో ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుర్రం కోటేశ్వర్, బోయిని కుమార్‌యాదవ్, దోమ మహేందర్ రెడ్డిలతో పాటు కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటారు ప్రారంభం

ఖిలా వరంగల్: వరంగల్ 38వ డివిజన్ పడమరకోట పద్మశాలి వీధిలో బోర్లు, బావులు అడుగంటిపోయాయి. ఈమేరకు నీటి సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ బైరబోయిన ఉమను స్థానికులు కోరారు. స్పందించిన కార్పొరేటర్.. అగర్త చెరువు వద్ద శుక్రవారం బోరుమోటార్ వేయించారు. దాంతో ఆమెకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బైరబోయిన దామోదర్, రాజేష్, ఆర్పీ రమ, వంగరి రాజమౌళి పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ఖిలా వరంగల్: వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని పెట్రోల్ బంక్ జంక్షన్‌లో వాక్ సమాఖ్య ఫౌండేషన్ చైర్మన్ అరవింద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీజేపీ నేత డాక్టర్ వన్నాల వెంకటరమణ, ఎస్సై సాంబయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండు వేసవిలో బాటసారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకుల ధర్నా



కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం (కుక్టా) ఆధ్వర్యంలో క్యాంపస్‌లోని ఫార్మసీ కళాశాల ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లోని 1,335 మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, మధుకర్‌రావు, శశిధర్, లక్ష్మారెడ్డి, నర్సింహులు, సుచరిత పాల్, కల్పన, ప్రసన్న, లక్ష్మి, శ్రీలత, స్వప్న, రాజశ్రీ, శిరీష, సంతోష్, దయాకర్, యశ్వేందర్ పాల్గొన్నారు.

కాజీపేట జంక్షన్‌లో అన్నదానం

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లో కాశీ వరాహి త్రిశక్తి పీఠం గురువు నవీన్‌శర్మ, శిష్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. సుమారు 300 మంది బాటసారులు, ప్రయాణికులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో నిర్వాహకులు దారంగుల రాజేష్, రాజు, శంకర్, రాజా, అజయ్, అనిల్, సమ్మయ్య పాల్గొన్నారు.

ఇంటింటికి పోస్టాఫీస్ సేవలు



కరపత్రం అందజేస్తున్న హరికృష్ణ

కాజీపేట అర్బన్: ఇంటింటికి పోస్టాఫీస్ సేవలందిస్తామని పోస్టాఫీస్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ హరికృష్ణ తెలిపారు. కాజీపేట మండల కడిపికొండ గ్రామంలో శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ పోస్టాఫీస్ సేవలపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ పథకంలో మహిళలు, బాలికలు రూ.వెయ్యి నుంచి రూ.2 లక్షల వరకు డిపాజిట్ చేసుకోవచ్చని వివరించారు. అందుకు 7.5 శాతం వడ్డీ లభిస్తుందని తెలిపారు. పోస్టాఫీస్ సేవలను ప్రతీఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పోస్టాఫీస్ సిబ్బంది ప్రభంజన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ చీఫ్‌ను కలిసిన తూర్పు కాంగ్రెస్ నేతలు



పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

వరంగల్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు వరంగల్ డీసీసీ నూతన అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ నేతృత్వంలో శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, పీసీసీ నాయకులు వరద రాజేశ్వర్‌రావు, మహ్మద్ అయూబ్, కొత్తపల్లి శ్రీను, జన్ను రవి, గొల్లన రవి, ప్రతాప్, మహమూద్ పాషా, సాబీర్, రాజా తదితరులు పాల్గొన్నారు.